సూర్య
www.suryaa.com
రంగారెడ్డి-వికారాబాద్ మేడ్చల్
ఆదివారం 9 జూన్ 2024
పేజీలు : 8


## ప్రజావాణి యధావిధిగా : కలెక్టర్ గౌతం పోట్రూ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 08): లోక్ సభ ఎన్నికల్లో భాగంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున తాత్కాలికంగా రద్దు చేయబడిన ప్రజావాణి కార్యక్రమాన్ని తిరిగి ఈనెల 10న సోమవారం నుండి యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని శనివారం జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ ఒక ప్రకటనలో తెలియజేశారు. జిల్లాలోని ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం సోమవారం ఉదయం 10:30 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ప్రజావాణి సమావేశ మందిరంలో నిర్వహించబడే ప్రజావాణి కార్యక్రమానికి హాజరై తమ సమస్యలను పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు.

# పేరుకే ప్రత్యేక అధికారులు

- అంతా పంచాయతీ కార్యదర్శే
- ఖాళీగా గ్రామపంచాయతీల ఖాతాలు
- గ్రామ పంచాయతీ నిర్వహణకు ఇబ్బందులు




మంచాల, మేజర్ న్యూస్ (జూన్ 08) : ఈ ఏడాది జనవరి 31వ తేదితో సర్పంచుల పదవీకాలం ముగిసింది. ఫిబ్రవరిలో ప్రత్యేకాధికారుల పాలన మొదలైంది. వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన వారిని స్పెషల్ ఆఫీసర్లుగా ప్రభుత్వం నియమించింది. వారిలో కొందరికి గ్రామ పాలనపై ఎలాంటి అవగాహన లేక పంచాయతీల పరిస్థితి ఆగమ్యగోచరంగా తయారైంది. వారికి గ్రామ పాలన, నిధుల విషయంలో స్పష్టత లేకపోవడంతో గ్రామ పాలన పడకేసింది. దీంతో గ్రామపంచాయతీల ఖాతాలు ఖాళీ అయ్యాయి. కనీసం కరెంట్ బిల్లులు, బోరు మరమ్మతులు, ట్రాక్టర్లకు డీజిల్ కొనలేని పరిస్థితులు నెలకొన్నాయి. సర్పంచుల పదవీకాలం ముగియడంతో స్పెషల్ ఆఫీసర్ల చేతుల్లోకి గ్రామ పాలన వెళ్లింది. వారికి నిధులు, విధులపై స్పష్టత లేక... రావడం, పోవడం తప్పా ప్రత్యేకాధికారులు చేసిందేమీ లేక కార్యదర్శులకే పని భారమౌతోంది. వారివారి శాఖల పనుల్లో నిత్యం బిజీగా ఉన్నప్పటికీ రెండు మూడు గ్రామాలకు ప్రత్యేకాధికారులను నియమించారు. మరికొంత మంది పనులు పర్యవేక్షించేందుకు వీలు లేకుండా పోయింది. కేవలం జాయింట్ సంతకాలకే పరిమితమయ్యారనే ఆరోపణలు ఉన్నాయి. అంతా పంచాయతీ కార్యదర్శే చూడాల్సిన బాధ్యత ఉత్పన్నం అవుతుంది. ఆర్థిక పరమైన సమస్య వచ్చినప్పుడు స్పెషల్ ఆఫీసర్లు చేతులెత్తేయడంతో అప్పులు చేసి మరీ కనీస అవసరాలు తీర్చేందుకు పంచాయతీ కార్యదర్శులు నానా తంటాలు పడుతున్నారు. గ్రామ సిబ్బందికి నెలల కొద్ది జీతాలు రాకపోవడంతో సొంతంగా డబ్బులు ఇచ్చి ప్రభుత్వం నుంచి వచ్చినప్పుడు తీసుకునే పరిస్థితి నెలకొన్నదని పంచాయతీ కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆర్థిక భారం పంచాయతీ కార్యదర్శులపై పడుతోందని, ప్రభుత్వం సమయానికి నిధులు మంజూరు చేయాలని కోరుతున్నారు.

★ సమయానికి నిధులు రాక...

15వ ఆర్థిక సంఘం, స్టేట్ ఫైనాన్స్ ఇచ్చే నిధులు, పన్నుల వసూళ్లు పంచాయతీలకు ముఖ్యమైన ఆర్థిక వనరులు. చాలా కాలంగా ఎస్ఎఫ్సీ నిధులు రావడం లేదు. కేంద్ర ప్రభుత్వం నేరుగా జనాభాకు అనుగుణంగా పంచాయతీకి ఇచ్చే నిధులు ప్రత్యేకపాలన ప్రారంభమైనప్పటి నుంచి రావడం లేదు. పన్ను వసూళ్లు అవుతున్నా ఖర్చులు పెరగడంతో మెయింటెన్స్ తప్పా మిగులు ఏమీ ఉండడం లేదు. ఇక మాకేం సంబంధం లేదన్నట్లుగా స్పెషల్ ఆఫీసర్లు కనీసం పంచాయతీల వైపు కన్నెత్తి చూడకపోవడంతో పంచాయతీ కార్యదర్శులపై ఆర్థిక పని భారం పడుతుంది. ప్రభుత్వం స్పందించి నిధులు మంజూరు చేస్తే ఉత్సాహంగా పని చేసుకుంటామని పంచాయతీ కార్యదర్శులు అంటున్నారు.

## రామోజీ సేవలు ఎనలేనివి...ఈటల

★ రామోజీ చిత్రపటానికి ఈటల రాజేందర్, బీజేపీ నేతలు ఘనంగా నివాళులు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 08): ఈనాడు గ్రూప్ సంస్థల ఛైర్మన్, మీడియా దిగ్గజం రామోజీరావు చిత్రపటానికి మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ బీజేపీ నేతలు కేంద్ర రాజధాని ఢిల్లీలోని తెలంగాణ భవన్ లో ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఓ సామాన్య కుటుంబంలో జన్మించి అసామాన్య విజయాలు సాధించిన రామోజీరావు మరణం తనను తీవ్ర ఆవేదనకు గురి చేసిందని తెలిపారు. ఈ సందర్భంగా అక్షర యోధుడు దేశానికి అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. 'మీడియా రంగంలో రామోజీరావు ది ప్రత్యేక శకం. ఈనాడు గ్రూప్ సంస్థలు స్థాపించి వేలాది మందికి ఉపాధి కల్పించారు. ఎన్నో సవాళ్లు, సమస్యలను అధిగమించి ఎవరికీ ఎక్కడా తలవంచకుండా విలువలతో సంస్థలు నడిపిన విధానం అందరికీ ఆదర్శనీయం. మీడియా రంగంలో ఆయన ఓ శిఖరం. రామోజీరావు ఇక లేరనే వార్తను జీర్ణించుకోలేకపోతున్నాం.' అని పేర్కొన్నారు. రామోజీరావు కుటుంబ సభ్యులకు, ఈనాడు గ్రూప్ సంస్థల సిబ్బందికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. నివాళులు అర్పించిన వారిలో మల్కాజిగిరి పార్లమెంట్ బీజేపీ నేతలు పాల్గొన్నారు.

# సీబీఐటీలో మహిళా ప్రొఫెసర్‌పై లైంగిక వేధింపులు

– న్యాయం చేయాలంటూ ఆందోళనకు దిగిన టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్







గండిపేట్, మేజర్‌న్యూస్ (జూన్ 08) : గండిపేట్ మండల పరిధిలోని సీబీఐటీ కళాశాలలో మహిళా ప్రొఫెసర్‌పై లైంగిక వేధింపులు కలకలం రేపాయి. వేధింపులకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలంటూ శనివారం కళాశాల ప్రిన్సిపల్ ఛాంబర్ ఎదుట ఆందోళనకు దిగారు. కవరేజ్ కోసం వెళ్లిన మీడియా సిబ్బందిని సైతం అడ్డుకుని దురుసుగా ప్రవర్తించి గేటుకు తాళం వేశారు. వివ రాల ప్రకారం.. గత 23 సంవత్సరాలుగా పని చేస్తున్న ఓ మహిళా ప్రొఫెసర్‌పై ఐక్యూఏసీ డైరెక్టర్లు సుశాంత్‌బాబు, త్రివిక్రమ్‌రావులు లైంగికంగా వేధిం పులకు గురి చేస్తున్నారు. దీంతో మహిళా ప్రొఫెసర్ ప్రిన్సిపల్ నరసింహులును కలిసి వేధింపుల విషయాన్ని వివరించారు. ప్రిన్సిపల్ ఈ మేరకు స్పందిస్తూ ఇలాంటి ఘటనలు సర్వసా ,దారణమేనని, తేలికగా తీసుకోవాలంటూ ఉచిత సలహా ఇచ్చినట్లు సమాచారం. దీంతో మహిళా ప్రొఫెసర్‌కు న్యాయం చేయాలంటూ ఆమెకు మద్దతుగా బోధన, బోధనేతర సిబ్బంది ప్రిన్సిపల్ ఛాంబర్ ఎదుట ఆందోళనకు దిగారు. బోధన, బోధనేతర యూనియన్ అధ్యక్షులు సంజీవ్ ఛాంబర్ ఎదుట పడుకొని ఆందోళనకు దిగినా ప్రిన్సిపల్ పై నుంచి దాటి వెళ్లిపోయారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ.. మహిళా ప్రొఫెసర్‌కు న్యాయం చేయకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామ న్నారు. ప్రొఫెసర్ తక్షణమే స్పందించి వేధింపులకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయంపై అధికారికంగా ఎవరూ స్పందించడం లేదు.

## న్యాయమైన తీర్పుల పట్ల కోర్టులపై

# ప్రజలకు విశ్వాసం పెరుగుతుంది

**● డిసిసి జిల్లా ఉపాధ్యక్షుడు భీంరెడ్డి**



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూన్ 08)ః న్యాయమైన తీర్పులు కోర్టులు ఇవ్వడం పట్ల ప్రజలకు కోర్టుల పైన మరింత విశ్వాసం పెరుగుతుందని డిసిసి జిల్లా ఉపాధ్యక్షుడు భీంరెడ్డి అన్నారు. శనివారం కుల్కచర్ల మండల కేంద్రంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ... చౌడాపూర్ మండల పరిధిలోని పాచావుకుంట తండాలో ఈనెల 5న ఇద్దరు వృద్ధులు విద్యుత్ ఘాతానికి గురై మరణించిన జాతీయ పక్షి నెమలిని కోసుకొని తిన్నారు. విషయం తెలుసుకున్న అటవీశాఖ అధికారులు విచారణ చేపట్టి ఇద్దరు వృద్ధులపై వన్యప్రాణి సంరక్షణ చట్టం కింద కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరిచారు. అనాగరికతలో ఉంటూ చనిపోయిన నెమలిని తిన్న వృద్ధులకు కోర్టు మానవత దృక్పథంతో బెయిల్ మంజూరు చేయడం హర్షించదగ్గ విషయమని భీంరెడ్డి పేర్కొన్నారు. ఇలాంటి న్యాయమైన తీర్పులు ఇవ్వడం పట్ల కోర్టుల పైన ప్రజలకు మరింత విశ్వాసం పెరుగుతుందని ఆయన అన్నారు.

# చిర్యాల్ అలయంకు పొట్టేతిన భక్తులు

**ఆలయ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం**






కీసర,మేజర్ న్యూస్:భక్తుల కొంగుబంగారం, సంకల్పసిద్ధిగా పేరొందిన శ్రీ చీర్యాల లక్ష్మీ నృసింహ స్వామి దేవస్థానంకు భక్తులు పెద్దఎతున్న తరలివచ్చారు. నగరం నలుమూలల నుండి భక్తులు శనివారం విచ్చేసి స్వామి వారి సేవలో భక్తిశ్రద్ధలతో కుటుంబసభ్యులతో సాయంత్రం వరకు గడిపారు. ఈ మేరకు ఆలయ చైర్మన్ మలారపు లక్ష్మీనారాయణ, ధర్మకర్త శ్రీహరీలు శ్రీ శ్రీ శ్రీ చీర్యాల లక్ష్మీ నృసింహ స్వామి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించి భక్తులకు వడ్డించారు. ప్రతి శనివారం ఆలయ వద్ద అన్నదాన కార్యక్రమం చైర్మన్ లక్ష్మీనారాయణ తెలియజేశారు.

## ఘనంగా మాజీ సర్పంచ్ కొన్నింటి సురేష్ జన్మదిన వేడుకలు



మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (జూన్ 08)ః చిన్న కోల్కుంద సర్పంచ్ కొనింటి సురేష్ పుట్టినరోజు వేడుకలను స్పీకర్, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ బంజారాహిల్స్ లోని ఆయన నివాసంలో కేకు కట్ చేసి సురేష్ కు తినిపించి, శాలువాతో సత్కరించారు. అనంతరం స్పీకర్ ప్రసాద్ మాట్లాడుతూ... సురేష్ లాంటి యువకులు రాష్ట్ర రాజకీయాల్లోకి వచ్చి ప్రజలకు సేవలు చేయాలని సూచించారు. అలాగే సర్పంచ్ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయిలో అంచెలంచెలుగా ఎదుగుతూ ప్రజలకు ఉన్నతమైన సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ కాంగ్రెస్ నాయకులు పి. మల్లేశం, ఎస్. రవి, ఎస్. రాజు, ఏ. సామెలు తదితరులు పాల్గొన్నారు.

## రామోజీరావు మృతి బాధాకరం

**● మాజీసర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు కె.రాజిరెడ్డి**



దోమ, మేజర్‌న్యూస్ (జూన్ 08)ః రహస్యాలు లేని అక్షర పథం ఈనాడు టీవీ రేడియో ఫుడ్స్ వస్త్రాల ప్రజాహిత వ్యాపారంలో సేవా నిరతి కనబర్చిన రామోజీ రావు మృతి తెలుగు ప్రజల దురదృష్ట కరం అని దోమ మండల సర్పంచుల సంగం మాజీ అధ్యక్షులు కె రాజిరెడ్డి ద్రిగ్భ్రంతి వ్యక్త పరిచారు. తెలుగు భాషలో ప్రాంతీయ మీడియాను స్థాపించి అనేక రాష్ట్రాల్లో పలు బాషల్లో టీవీ ఛానళ్ల ద్వారా భారత దేశంలోనే పేరు తెప్పించిన అక్షర యోధుడు విభిన్న వ్యాపారాల్లోను ప్రజా పక్షమే రామోజీ నైజం ఫిల్మ్ సిటీ నిర్మాణం తో సినీ రంగానికే తెలంగాణను సినీ కేంద్రంగా మార్చిన ఘనుడు రైతులు మూస పద్ధతి మరచి ప్రయోగాత్మక వ్యవసాయం వైపు మళ్లించిడానికి అన్నదాత కు నిర్మాతగా రైతులను విప్లవాత్మక వ్యవసాయం వైపు మళ్లించిన వ్యక్తి రామోజీ అని కొనియాడారు. బ్రతికి ఉండగనే స్మారకం నిర్మించుకున్నవ్యక్తి రామోజీరావు అన్ని అన్నారు.

## కుటుంబ కలహాలతో

# వ్యక్తి ఆత్మహత్య

**చన్గోముల్ ఎస్ఐ మధుసూదన్ రెడ్డి**



ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నమహేష్

పూడూరు మేజర్ న్యూస్ (జూన్ 08)ః కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన వికారాబాద్ జిల్లా పరిధిలోని పూడూరు మండల కేంద్రంలో చోటుచేసుకుంది స్థానికులు మరియు ఎస్ఐ మధుసూదన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..పూడూరు గ్రామానికి చెందిన ఫిరంగి మహేష్ (24) వ్యవసాయ కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగించేవాడు. ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. కుటుంబ కలహాలతో తరచు గొడవలు పడేవారని అన్నారు. మృతుడు తండ్రి కాశయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు .

## ఏయూలో అంతర్జాతీయ

# ఎఫ్‌డిపీ కార్యక్రమం



ఘట్కేసర్, మేజర్ న్యూస్(జూన్, 08):ఘట్కేసర్ మండలం వెంకటాపూర్ లోనిఅనురాగ్ యూనివర్సి టీలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ డిపార్ట్ మెంట్ మరియు అనురాగ్ సెంటర్ ఫర్ ఎడ్యుకేషనల్ ఇన్నోవేషన్స్ సంయుక్తంగా పైథాన్ ప్రోగ్రామింగ్ పై ఒకవారం అంతర్జాతీయ ఎఫ్ డి పీకార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పుస్తక రచయిత డాక్టర్ రీమా తరేజా హాజరయ్యారు. కన్వీన ర్గా డీన్ డాక్టర్ జి. విష్ణుమూర్తి వ్యవహరించారు. కో-కన్వీనర్గా డాక్టర్ ఎస్. మధు, కో-ఆర్డినేటర్ డాక్టర్ శివప్రసాద్, వ్యవహరించారు. పాఠకులకు పైథాన్ ప్రోగ్రామింగ్లో సర్వాధునిక పరిజ్ఞానం అందించడం, ప్రాక్టికల్ అప్లికేషన్స్ మరియు నూతన సాంకేతికలపై దృష్టి సారించడం ఈకార్యక్రమ లక్ష్యంఅని తెలిపారు. ఈఎఫిడిపిలో వ్యాసాలు, లెక్చర్లు మరియు ప్రాక్టికల్ సెషన్లు నిర్వహించడం జరిగింది.

## మేడ్చల్ నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం ఇంచార్జీగా మహమ్మద్ అనీస్ పాషా



ఘట్కేసర్, మేజర్ న్యూస్(జూన్, 08):

మేడ్చల్ నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం ఇంచార్జ్‌గా మహమ్మద్ అనీస్ పాషా నియమితులయ్యారు. ఈ మేరకు నియామక పత్రాన్ని జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య జారీచేసి అందజేశారు. ఈ కార్యక్రమంలోజాతీయ బిసి సంక్షేమ సంఘ కార్యదర్శి గుజ్జ రమేష్, రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘ అధ్యక్షులు చెరుకుల రాజేందర్, ఘట్కేసర్ మైనారిటీ నాయకులు మహమ్మద్ అబ్దుల్ ఖయ్యూం ఉన్నారు.

# వికలాంగుల బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలి

▶▶ ఎన్‌పీఆర్‌డీ జిల్లా అధ్యక్షులు ఆశన్నగారి భుజంగరెడ్డి ▶▶ జూలై 23,24న జిల్లా తృతీయ మహాసభలు



చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 8) ః ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలని ఎన్‌పీఆర్‌డీ జిల్లా అధ్యక్షులు ఆశన్నగారి భుజంగరెడ్డి హెచ్చరించారు. శనివారం వికలాంగుల హక్కుల జాతీయ వేదిక చేవెళ్ల డివిజన్ కమిటీ సమావేశం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... వికలాంగుల చట్టాలను అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం చెందిందని, నామినేటెడ్ పదవుల్లో వికలాంగులకు రిజర్వేషన్ల సాధన కోసం ఉద్యమం చేస్తామన్నారు. 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం అమల్లోకి వచ్చి 8ఏండ్లు అవుతున్న నేటికి పూర్తిస్థాయిలో అమలుకు నోచుకోవడం లేదన్నారు. చట్టం గుర్తించిన 21రకాల వైకల్యాలకు ఎందుకు ధ్రువీకరణ పత్రాలు జారీ చేయడం లేదని ప్రశ్నించారు. తీవ్ర వైకల్యం కలిగిన వికలాంగులకు ప్రత్యేక అలవెన్స్ ఇవ్వాలని చట్టంలో ఉందని, దాని అమలు చేయడం లేదన్నారు. మెంటల్ హెల్త్ కేర్ చట్టం 2017ను వెంటనే అమలు చేసి ప్రతి జిల్లా కేంద్రంలో మానసిక వికలాంగుల కోసం ప్రత్యేక హోమ్స్ నిర్మించాలని డిమాండ్ చేశారు. వికలాంగులపై జరుగుతున్న వేధింపులు అరికట్టేందుకు ప్రత్యేక రక్షణ చట్టం చేయాలని డిమాండ్ చేశారు. నామినేటెడ్ పదవుల్లో వికలాంగులకు రిజర్వేషన్ల అమలు చేయాలన్నారు. రిజర్వేషన్స్ సాధన కోసం ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.

**జూలై 23,24న జిల్లా తృతీయ మహాసభలు**

జూలై 14,15తేదిల్లో ఎన్‌పీఆర్డీ రంగారెడ్డి జిల్లా తృతీయ మహాసభలు షాద్‌నగర్ పట్టణంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈమహాసభలకు జిల్లాలోని అన్ని మండలాల నుండి 500 మంది ప్రతినిధులు హాజరవుతున్నారన్నారు. మహాసభల్లో జిల్లాలో వికలాంగుల సమస్యలను చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని అన్నారు. జిల్లాలో సదరం క్యాంపు నిర్వహణలో రూపొం దిస్తామన్నారు. జిల్లాలో సదరం క్యాంప్ నిర్వహణలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. స్వయం ఉపాధి కోసం నిరుద్యోగులకు రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పథకాల్లో వికలాంగులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎన్‌పీఆర్డీ చేవెళ్ల డివిజన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా బోడ శ్రీనివాస్, కార్యదర్శిగా ఎర్రవల్లి నాగేష్‌లను ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్కొని రాజు, కోశాధికారి దేవరంపల్లి రాజశేఖర్‌గౌడ్, సహాయ కార్యదర్శి నాగార్జున, శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు చేకూరు శేఖర్‌గౌడ్, నాయకులు అబ్బే సంతోష తదితరులు ఉన్నారు.

# వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలి

★ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కుమార్

కందుకూరు, మేజర్ న్యూస్ ( జూన్ 08):గ్రామీణ ఉపాధి హామి చట్టంపై జరుగుతున్న అన్యాయంపై నిర్వహించే వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని ఆ సంఘం మండల కార్యదర్శి అంకగళ్ల కుమార్ పిలుపునిచ్చారు. శనివారం ఆయన పత్రిక ప్రకటనలో తెలుపుతూ...తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం కమిటీ ఆధ్వర్యంలో గ్రామీణ ఉపాధి హామి చట్టం అమలు సవాళ్ళు అనే అంశంపై ఈనెల 10 నగరంలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం కళానిలయంలో సదస్సు జరుగుతుందని తెలిపారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అనుసరించిన విధానాల వల్ల గ్రామీణ ఉపాధి హామి కార్మికులకు అన్యాయం జరుగుతుందని అన్నారు.గత యుపీఏ ప్రభుత్వం వామపక్ష పార్టీల మద్దతు ద్వారా మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టం 100 రోజుల పనిని గ్యారంటీ చేస్తూ అమలు చేయడం జరిగిందని తెలిపారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కూలీలకు పని దినాలు తగ్గించడమే కాకుండా కొత్తకొత్త నిబంధనలు పెడుతూ ఉపాధి హామి పథకాన్ని నీరుగారుస్తున్నారని తెలిపారు. దీనికై వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో తలపెట్టె సదస్సును విజయవంతం చేయాలని ఆయన కోరారు.



# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జూన్ 08 )ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో గృహజ్యోతి పథకం అమలు నేపథ్యంలో శనివారం ఆమనగల్లు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారాధ్యంలో రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రజా పాలన లో ఎన్నికల ముందు ఇచ్చిన హామీల లో భాగంగా. ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతుందని వారు పేర్కొన్నారు. బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం. గృహజ్యోతి అమలు. వివిధ సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రభుత్వం పాలనసాగుతుందని వారు చెప్పారు. కార్యక్రమంలో.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్, పట్టణ అధ్యక్షుడు మానయ్య, మండల మాజీ అధ్యక్షులు మంగ్లీ రాములు జిల్లా నాయకులు కృష్ణ నాయక్ నాయకులు. ఖాదర్. మల్లయ్య.ఎండి ఫరీద్, అలీమ్, పోలేపల్లి శేఖర్ గౌడ్, ఆమనగల్లు మైనార్టీ సెల్ అధ్యక్షులు ఖాదర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజు, మహేష్, శ్రీశైలం, పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్, శివలింగం, రామకృష్ణ, జంగా రెడ్డిపల్లి పరమేష్, ఖాదర్, మహేష్, సురేష్ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# పట్నం పోలీస్‌కు ఉత్తమ రివార్డ్

ఇబ్రహీంపట్నం, మేజర్ న్యూస్ (జూన్ 08): పట్నం పోలీస్ కు ఉత్తమ రివార్డ్ దక్కింది. శనివారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని గురునానక్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో కొత్త చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం డిసిపి సునీత రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ట్రైనింగ్ ఇచ్చారు. అందులో భాగంగా ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ క్రైమ్ ఉమెన్ కానిస్టేబుల్ శ్రీలత చట్టాలపై మంచి ప్రజెంటేషన్ ను కనబరచి ఉత్తమ రివార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఏసిపి కె పీటర్ వాట్సాల రాజు, సిఐ సత్యనారాయణ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఇబ్రహీం శేఖర్ తల్లి దశదినకర్మలో పాల్గొన్న మాజీ మంత్రి సబితా రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( జూన్ 08): మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఇబ్రహం శేఖర్ తల్లి దశదిన కార్యక్రమంలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ గ్రామంలోని వై బి ఆర్ గార్డెన్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి పాల్గొని ఇబ్రహం శేఖర్ తల్లి చిత్రపటానికి పుష్పమాలవేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ సూర్ణ గంటి అర్జున్, కార్పొరేషన్ కార్పొరేటర్లు పెద్దబావి శ్రీనివాస్ రెడ్డి,చుక్క శివకుమార్, కార్పొరేషన్ కో ఆప్షన్ సభ్యులు జి. రఘునందచారి,బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ సంరెడ్డి వెంకట్ రెడ్డి, కళ్లెం లక్ష్మారెడ్డి,ఎల్లారెడ్డి, బోయపల్లి శేఖర్ రెడ్డి,నిమ్మల నరేందర్ గౌడ్,తిమ్మని గిరీష్, జర్నలిస్టులు శ్రీధర్, ప్రమోదు, కార్యకర్తలు సంతోష్,తదితరులు కలిసి ఘన నివాళులర్పించారు.

## 25 వ డివిజన్లో అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన మేయర్

★ కుళ్ళిన గుడ్లను అందించిన అధికారులపై ఆగ్రహం

★ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కార్పొరేషన్ మేయర్



బాలాపూర్ మేజర్ న్యూస్( జూన్ 08): అల్మాస్గూడ 25వ డివిజన్లోనీ అంగన్వాడి కేంద్రాన్ని కార్పొరేషన్ స్థానిక కార్పొరేటర్ తో పాటు మేయర్ సందర్శించారు.మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అల్మాస్గూడ 25వ డివిజన్ అంగన్వాడీ కేంద్రానికి సందర్శించి అంగన్వాడి సెంటర్లో కుళ్ళిన గుడ్లను గర్భిణీ లకు చిన్నారులకు అందించడం పై తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే గర్భిణీ లకు పిల్లలకు తాజా గుడ్లను పంపిణీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అనంతరం రాజీవ్ గృహకల్ప లోని కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో 200 యూనిట్ల కరెంటు ఫ్రీ కరెంటు అమలు అయినటువంటి బిల్లులను మేయర్ కు చూపిస్తూ గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేయడం పట్ల ఆమె సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ముత్యాల లలితా కృష్ణ మహేశ్వరం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, దిండు శ్రీనివాస్ గౌడ్, సునీల్, రవి, మనోజ్, నరసింహ, గిరి ముదిరాజ్, తిరుమలేష్,కార్యకర్తలు అభిమానులు అంగన్వాడి టీచర్, బాలింతలు గర్భిణీ స్త్రీలు చిన్నారులు మహిళలు పాల్గొన్నారు.



గండిపేట్, మేజర్‌న్యూస్ (జూన్ 08) : ఆంధ్రప్రదేశ్‌లోని అమరావతి ఎన్టీఆర్ భవన్‌లో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్లరామయ్యను, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎంఎస్ రాజు, మడకశిర టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందిన అభ్యర్థిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న యువజన కాంగ్రెస్ నాయకులు దుద్దు ఆకాష్ తదితరులు

# రామోజీరావు అస్తమయం



- నివాళులర్పించిన పలువురు ప్రముఖులు
- చివరి చూపు కోసం పోటెత్తిన ప్రజలు
- ప్రజల సందర్శనార్థం కార్పొరేట్ కార్యాలయంలో పార్థీవదేహం
- నేడు ఫిల్మ్‌సిటీలో ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జూన్ 08) : తెలుగు పత్రికా రంగం దిగ్గజం, ఈనాడు గ్రూప్స్ అధినేత, పద్మవిభూషణ్ గ్రహీత చెరుకూరి రామోజీ రావు(88) శనివారం తెల్లవారుజామున కన్నుమూశారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాదపడుతూ ఓ ప్రైవేటు హాస్పత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. ఆయన భౌతిక కాయాన్ని రామోజీ ఫిల్మ్‌సిటీలోని కార్పొరేట్ కార్యాలయంలో ప్రజల సందర్శనార్థం పెట్టారు. రామోజీ మరణ వార్తను విన్న సూర్య దిన పత్రిక ఛైర్మన్ నూకారపు సూర్యప్రకాశ్‌రావు, ఆర్‌ఎం శ్రీనివాస్‌రావు, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు, ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి రంగారెడ్డి, దేవిరెడ్డి సుదీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్, క్యామ మల్లేష్, గుత్త సుఖేందర్ రెడ్డి, పలువురు సినీప్రముఖులు హాజరై రామోజీరావు పార్థీవ దేహాన్ని సందర్శించి అతని భౌతిక కాయానికి ఘనంగా నివాళులర్పించి అతని కుటుంబ సభ్యులకు ప్రగాడ సంతాపాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రామోజీరావు మరణం తెలుగు పత్రికా, మీడియా రంగాలకు తీరని లోటు అన్నారు. తెలుగు జర్నలిజానికి విశ్వసనీయతను, తెలుగు మీడియా రంగానికి కొత్త పంథాను నేర్పించిన ఘనత రామోజీరావుకే దక్కుతుందన్నారు. రామోజీరావు తెలుగు జాతీ కీర్తిని దేశ స్థాయిలో చాటిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. రంగం ఏదైనా విలువలకు, విశ్వసనీయతకు పెద్దపీట వేసిన వ్యక్తి రామోజీరావు అన్నారు. పత్రిక నిర్వాహణ ఒక సవాల్ అనుకొనే పరిస్థితుల్లో ఐదు దశాబ్దాల పాటు ఈనాడు పత్రికను నెంబర్ వన్ స్థానంలో నడిపించడంతో పాటు ఈటీవీ స్థాపనతో టీవీ మీడియా రంగానికి దశాదిశా నిర్ధేశించిన దార్శనికుడు రామోజీరావు అన్నారు. విలువలతో కూడిన జర్నలిజానికి పర్యాయ పదంగా మారి అంచెలంచెలుగా ఎదిగిన రామోజీ జీవిత ప్రస్థానం మరువలేనిదన్నారు. ఆసియా ఖండంలోనే అతిపెద్ద ఫిల్మ్‌సిటీని నిర్మించి ఎంతో మందికి ఉపాధి కల్పించిన సహృదయుడు రామోజీ అన్నారు. అక్షర వీరుడు ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ ఆయన కుటుంబ సభ్యులకు వారు ప్రగాడ సానుభూతిని తెలియజేశారు.

***నేడు ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు...***

రామోజీరావు అంత్యక్రియలను నేడు అధికారిక లాంఛనాలతో నిర్వహించాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి సూచించారు. ఈ మేరకు ఏర్పాట్లు పర్యవేక్షించాల్సిందిగా రంగారెడ్డి కలెక్టర్, సైబరాబాద్ కమీషనర్‌కు సీఎస్ ద్వారా సీఎం ఆదేశాలు జారీ చేశారు. ఇదిలా ఉండగా సాధారణ ప్రజలకు ఫిల్మ్‌సిటీలోకి పోలీసులు అనుమతి ఇవ్వకపోవడంతో రామోజీ రావు భౌతికకాయాన్ని చివరి సారిగా చూడాలిని ఎంతో ఆశతో వచ్చిన ప్రజలకు నిరాశే మిగిలింది. అంత్యక్రియల సందర్భంగానైనా సాధారణ ప్రజలకు అనుతివ్వాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

***రామోజీ మరణం బాధాకరం : వీరేందర్‌గౌడ్***



రామోజీరావు మరణం బాధాకరమని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతనిధి తూళ్ల వీరేందర్‌గౌడ్ అన్నారు. ఆయన భౌతికకాయానికి నివాళ్ళలర్పించి తన ప్రగాఢ సానూతిభూతి తెలిపారు. తమ కుటుంబంతో రామోజీరావుకు సాన్నిహిత్యాన్ని గుర్తు చేసుకున్న వీరేందర్ గౌడ్... నమ్మిన విలువలకు, సిద్దాంతాలకు భిన్నంగా వెళ్లవద్దనే ఉపదేశం నన్ను ప్రభావితం చేశాయని వివరించారు.

***నివాళులర్పించిన అందేల***

రామోజీరావు పార్థివ దేహానికి భారతీయ జనతా పార్టీ మహేశ్వరం ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ నివాళి అర్పించారు. అనంతరం అందేల మాట్లాడుతూ... కృషి పట్టుదలతో నిరంతరం శ్రమిస్తే సామాన్యుడు కూడా అసామాన్యుడిగా



ఎదుగుతారని నిరూపించిన వ్యక్తి



రామోజీరావు అని అన్నారు. మీడియాకు తెలుగు సమాజానికి ఆయన లేని లోటు తీరనిదని అన్నారు.

## ఆమనగల్లు సి.హెచ్.సిలో అరకొర వైద్య సేవలు

- శిధిలావస్థకు చేరిన భవన పునః నిర్మాణంతో ఇరుకైన గదులు, చెట్లకింద వైద్యసేవలు
- ఆసుపత్రి పునఃనిర్మాణం పూర్తయ్యే వరకు పూర్తి వసతులతో కూడిన భవనంలోకి మార్చాలంటున్న స్థానికులు



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జూన్ 07) : ఐదు మండలాల ప్రధాన కూడలి ఆమనగల్లు పట్టణంలో శిధిలావస్థకు చేరిన కమ్యూనిటి హెల్త్ సెంటర్‌ను కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రత్యేకచొరవతో రాష్ట్ర ప్రభుత్వం పునః నిర్మించేందుకు శ్రీకారం చుట్టినవిషయం తెలిసిందే.అయితే ఈ ఆసుపత్రికి నిత్యం వందల సంఖ్యలో వచ్చే రోగులకు వైద్య సేవలు అందించేందుకు వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు ఇదే ఆసుపత్రి ఆవరణలోని హోమియోపతిక్ ఆసుపత్రి గదులతో పాటు పక్కనే ఉన్న ఇరుకైన కార్యాలయ పాతగదులకు కలరింగ్ చేసి ఓ.పి సేవలు ప్రారంభించారు. ఆయా గదులు ఆసుపత్రి ఫర్నీచర్‌తోనే ఇరకాటంగా మారడంతో గదుల బయట, చెట్లకింద వైద్యం కొరకు రోగులకు సేవలు అందిస్తున్నట్లు స్థానికులు పేర్కొంటున్నారు. వందలాది మంది వైద్యం కొరకు వచ్చే ఈ కమ్యూనిటి హెల్త్ సెంటర్ నిర్వాహణకు సరిపడా గదులు, ఆవరణ ఉన్న భవనాన్ని ఎంచుకోవాల్సిన వైద్యశాఖ అధికారులు అరకొర వసతులతో కూడిన ఇరుకైన గదులు, చెట్లకింద సి.హెచ్.సి సేవలు కొనసాగిస్తుండడంతో ఇటు చికిత్స కొరకు వస్తున్న రోగులు, అటు వైద్య సిబ్బంది అవస్థలు పడుతున్నారు. ఐదు మండలాల రోగుల ఇబ్బందులను గుర్తించి కమ్యూనిటి హెల్త్ సెంటర్ నిర్వహణకు అనువైన భవనాన్ని అద్దె ప్రాతిపదికన తీసుకొని ప్రజల ఇబ్బందులు తీర్చాలని స్థానిక నాయకులు , యువజన సంఘాలు డిమాండ్ చేస్తున్నారు.

## వర్ధంతి వేడుకలకు హాజరైన ప్రజా ప్రతినిధులు

ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జూన్ 08): మండలంలోని మేడిగడ్డ గ్రామపంచాయతీలో ఆమనగల్లు ఎంపీపీ అనిత విజయ్ తల్లి నేనావాత్. ముత్యాలి ప్రథమ వర్ధంతి వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆమనగల్లు మండల వైస్ ఎంపీపీ జక్కు, అనంత రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ నిట్ట నారాయణ హాజరై ముత్యాలి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళంలర్పించారు. అలాగే కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడిగడ్డ తండా గ్రామపంచాయతీ మాజీ ఎంపీటీసీలు మండ్లి రాములు, పరమేశ్వర్, మాజీ సర్పంచ్ అంబర్ సింగ్, మాజీ ఉపసర్పంచ్ మల్లేష్ నాయక్, నాయకులు విజయ్ రాథోడ్, పాండు, రవి తదితరులు పాల్గొన్నారు.

## రేపటి నుండి యధావిధిగా ప్రజావాణి



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జూన్ 08) : ప్రజాసమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమ వారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రేపటి (ఈ నెల 10వ తేదీ, సోమవారం) నుండి యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ శశాంక ఒక ప్రకటనలో తెలిపారు. పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉండడం వల్ల ప్రజా వాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని అన్నా రు. ప్రస్తుతం పార్లమెంటు ఎన్నికల ప్రక్రియ ముగిసినందున ప్రజావాణి కార్యక్రమం తిరిగి యధావిధిగా కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు.

## కోర్టు భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని ఎమ్మెల్యేకు వినతి

ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జూన్ 08) : ఆమనగల్లు మున్సిపాలిటీలో నూతన కోర్టు భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని కోరుతూ కల్వకుర్తి శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి ని శనివారం హైదరాబాద్ లోని ఆయన నివాసంలో ఆమనగల్లు బార్ అసోసియేషన్ నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కోర్టు భవనంతో పాటు పలు సమస్యలను వివరించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మల్లేపల్లి జగన్, ప్రధాన కార్యదర్శి దుద్దు ఆంజనేయులు యాదవ్, సీనియర్ లక్ష్మణ శర్మ, యదిలాల్, సుధాకర్ రెడ్డి, న్యాయవాదులు రామకృష్ణ, శేఖర్, కొప్పు కృష్ణ, మధు, సంతోష్, గణేష్, మల్లేష్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం కేసీఆర్‌ను కలిసిన మిషన్ భగీరథ మాజీ వైస్ ఛైర్మన్ ఉప్పల వెంకటేష్

ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జూన్ 08) : తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుని ఎర్రవేల్లి ఫామ్ హౌస్‌లో కల్వకుర్తి నియోజకవర్గ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మిషన్ భగీరథ మాజీ వైస్ ఛైర్మన్ ఉప్పల వెంకటేష్ మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కేసీఆర్ ఉప్పల వెంకటేష్‌తో కల్వకుర్తి నియోజకవర్గానికి సంబంధించిన పలు విషయాలను అడిగి తెలుసుకున్నట్లు ఆయన తెలిపారు. నియోజకవర్గంలో పార్టీ కార్యకర్తలకు అండగా ఉండి, బిఆర్ఎస్ పార్టీ నాయకత్వాన్ని బలపరుస్తూ కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలకుఎప్పుడు అందుబాటులో ఉండాలని, ప్రతిపక్షాల కుట్రలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ సామాన్య ప్రజలకు న్యాయం జరిగేలా చూడాలని కెసిఆర్ సూచించినట్లు ఉప్పల వెంకటేష్ స్థానిక విలేకరులకు తెలిపారు.



## నందనవనంలో సంచలనం సృష్టించిన రౌడీ షీటర్ హత్య





బాలాపూర్ మేజర్ న్యూస్( జూన్ 08): నందనవనంలో సంచలనం సృష్టించిన రౌడీ షీటర్ సల్మాన్ దారణ హత్య. మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నందనవనం అయ్యప్ప స్వామి గుడి పక్కన నిర్మానుష్య ప్రదేశంలో సల్మాన్ (25) సంవత్సరాల వ్యక్తి కత్తిపోట్ల గాయాలతో ఉండగా సమాచారం తెలుసుకున్న అతని తమ్ముడు అర్బాజ్ వెళ్లి సల్మాన్ ను దగ్గరలోని మెడిసిటీ ఆసుపత్రికి తీసుకువెళ్లగా అప్పటికే మరణించినట్లు డాక్టర్లు నిర్ధారించారు. సల్మాన్ తల్లి షబానా బేగం ఫిర్యాదు మేరకు మీర్పేట్ పోలీసులు కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే సుమారు సంవత్సరం క్రితం సల్మాన్ చెల్లెలు షబా ఫాతిమాను ఆమె భర్త దాసరి సురేందర్ అలియాస్ సూరి హత్య చేశాడు, అప్పటినుండి సల్మాన్ కు సురేందర్ కు మధ్య మనస్పర్ధలు ఉండి కక్షలు పెట్టుకొని పథకం ప్రకారం దాసరి సూరి అతని అనుచరులు నిర్మానుష్య ప్రాంతంలో సల్మాన్ ను హత్య చేసినట్లు ప్రాథమికంగా తెలుస్తోంది అని మీర్పేట పోలీసులు మీడియాకు తెలిపారు. ఫిర్యాదు మేరకు కేసును నమోదు చేసుకుని దర్యాప్తు కొనసాగిస్తున్నామని మీర్పేట్ సిఐ కాశీ విశ్వనాథ్ తెలిపారు.

## కాలనీలో సందర్శించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు



బాలాపూర్ మేజర్ న్యూస్( జూన్ 08): 13వ డివిజన్ సుల్తాన్పూర్ టౌన్షిప్ కాలనీలో పర్యటించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 13వ డివిజన్ సుల్తాన్ పూర్ టౌన్షిప్ కాలనీలో పర్యటించిన శనివారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అక్కడ ఉన్న కాలనీ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చిగురింత నరసింహారెడ్డి ఇక్కడున్న నీటి సమస్యను అతి తొందరలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం మాజీ సర్పంచి బొర్రా జగన్ రెడ్డి, పర్వీజ్, మధుబాబు, మోహన్, సతీష్, అఖిలేష్,అబ్దుల్ బారి, మూర్తి, యాదయ్య, అబ్దుల్ మతిన్, హుస్సేన్, నరసింహారెడ్డి, శ్రీనివాస్, భాస్కర్, పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారమే ధ్యేయం

### కార్పొరేటర్ శ్రీలత సురేష్‌గౌడ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (జూన్ 08) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని 18 వ వార్డులో ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవతో పని చేయడం జరుగుతుందని కార్పొరేటర్ గోకరి శ్రీలత సురేష్‌గౌడ్ అన్నారు. శనివారం వార్డు పరిధిలోని సరస్వతీ కాలనీ వీరబ్రహ్మేంద్ర కాలనీలో విద్యుత్ సమస్య తలెత్తడంతో విద్యుత్ శాఖ అధికారులకు ఫోన్ చేసి సమస్యను కార్పొరేటర్ పరిష్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. స్థానికంగా విద్యుత్ సమస్యలు రాకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అసలే వర్షాకాలం రానున్న నేపథ్యంలోఅధికారులు ముందస్తుగా సమస్యలు పరిష్కరించాలన్నారు. తద్వారా విద్యుత్ సమస్యలను అరికట్టవచ్చని వివరించారు. ఇంకా ఏవైనా సమస్యలు ఉంటే వాటిని తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కారం నీళ్లు చల్లే చైన్ స్నాచర్స్ ముఠా అరెస్ట్

- 8తులాల బంగారం,30తులాల వెండి,2లక్షల 47వేల నగదు, ఒక బైక్ స్వాధీనం
- కేసును చేదించిన పోలీసులను అభినందించిన డిసిపి సునీత రెడ్డి






జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 08):మహేశ్వరంలో చైన్ స్నాచింగ్ దొంగలు రెచ్చిపోతున్నారు. ఒంటరిగా మహిళలు,వృద్ధులు కనిపిస్తే చాలు... బైక్ వేసుకొని వెళ్లి వాటర్ బాటిల్ తో కారం నీళ్లు చల్లి,మెడలో ఉండే గొలుసులను లాగేసుకుంటున్నారు. ఈజీ మనీ కి అలవాటు పడిన ఈ ముఠా కారం నీళ్లు చల్లి గొలుసు దొంగతనాలకు పాల్పడుతున్నారు. కేవలం నగరంలో ఉండేవాళ్లే కాదు...ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వ్యక్తులు సైతం గొలుసు దొంగలించడమే పనిగా పెట్టుకున్నారు. ఈ నేపథ్యంలో పోలీసులు ఈ దొంగలపై ప్రత్యేక నిఘా పెట్టారు. ఘటన జరిగిన వెంటనే అదుపులోకి తీసుకునేలా చర్యలు చేపట్టారు. ఇప్పుడు తాజాగా ఓ ముఠాని మహేశ్వరం జోన్ పహాడి షరీఫ్ పోలీసులు పట్టుకున్నారు. చోరీ చేసిన బైక్ తో చైన్ స్నాచింగ్ కు పాల్పడుతున్న ముఠాని అరెస్ట్ చేశారు. ఈ ముఠాలో ఇద్దరు వ్యక్తులు ఉండగా...మహేశ్వరం పరిధిలో 4 చైన్ స్నాచింగ్ కేసులు,ఒక బైక్ చోరి కేసును గుర్తించారు. ఆ ముఠా వద్ద నుంచి 8తులాల బంగారు ఆభరణాలు,30 తులాల వెండి ఆభరణాలు,ఒక మోటార్ సైకిల్,నగదు 2 లక్షల 47 వేల రూపాయలను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసు గురించి మహేశ్వరం డిసిపి సునీత రెడ్డి, ఏసిపి లక్ష్మీకాంత్ రెడ్డి శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. మహేశ్వరం మండలం,మంఖాల్ గ్రామానికి చెందిన గడ్డమీది కల్పన 32 సంవత్సరాలు,గత నెల మే 24న ఉదయం 5 గంటలకు తన పిల్లలు 1) లక్ష్మీ ప్రసన్న, 2)హేమచందర్ 3)హేమంత్, వారి పొరుగు పిల్లలు 1)పావని 2)నేహా శ్రీ 3)మనీష్ కుమార్ లతో కలిసి ఔటర్ రింగ్ సర్వీస్ రోడ్డు మీదుగా శంషాబాద్ వైపు నడుచుకుంటూ వెళ్లి తిరిగి వస్తుండగా, సుమారు 5:50 గంటలకు మాస్కులు,హెల్మెట్లు ధరించిన ఇద్దరు గుర్తుతెలియని నేరస్తులు బైక్ పై వచ్చి కారం నీళ్లు కల్పన కళ్ళల్లోకి చల్లి మెడలోంచి గొలుసును లాగేసుకున్నారు. ఈ ఘటనలో గడ్డమీది కల్పన, ఆమె కుమార్తె లక్ష్మీ ప్రసన్న వారిని ప్రతిఘటించడానికి ప్రయత్నించినప్పుడు, బైక్ పై ఉన్న వ్యక్తి ఆమె కుమార్తెను, ఆమెను ఇద్దరినీ కర్రతో కొట్టారు. ఫలితంగా ఆమె నుదుటిపై రక్తస్రావం ఆమె కుమార్తె తలపై రక్తస్రావం జరిగింది. అయినా కల్పన, తన కుమార్తె లక్ష్మీ ప్రసన్న, నేరస్తులు నుండి బెదరకుండా నేరస్తుల వద్ద ఉన్న బైక్ కీని తీసి బిగ్గరగా పట్టుకొని కేకలు వేయడంతో నేరస్తులు తమ బైక్, బ్యాగ్ ను వదిలి బంగారంతో పారిపోయారు. అనంతరం తల్లి, కూతుర్లు పహాడి షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, చికిత్స కోసం విజయసాయి ఆసుపత్రికి తరలించారు. అనంతరం వారి వద్ద నుంచి వివరాలు తీసుకున్న పహాడీ షరీఫ్ ఇన్స్పెక్టర్ గురువారెడ్డి కేసు నమోదు చేసి, విచారణ నిమిత్తం కేసును డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ సుధీర్ కృష్ణకు అప్పగించారు. కేసును ఛాలెంజ్ గా తీసుకున్న పోలీసులు మహేశ్వరం డిసిపికి వివరాలు తెలపగా ఆమె ఆదేశానుసారం పహాడి షరీఫ్ ఇన్స్పెక్టర్ గురువారెడ్డి,డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ సుధీర్ కృష్ణ,మహేశ్వరం ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, ఎక్కడెక్కడ ఇలాంటి చైన్ స్నాచింగ్ కేసులు నమోదు అయ్యాయో చూసి అన్వేషణ మొదలుపెట్టారు. తద్వారా అలాంటి ఇద్దరు వ్యక్తులను పహాడీ షరీఫ్ క్రైమ్ టీం పోలీసులు గుర్తించారు. వారి వద్ద సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లో గల చోరీ సొత్తును విక్రయించేందుకు నిందితులు ముందుకు వస్తున్న సమయంలో పోలీసు బృందం సర్చ్ ఆపరేషన్ లో ఇద్దరు నిందితులను అనుమానించి అదుపులోకి తీసుకొని విచారించగా అసలు కథ బయటపడింది. కారం చల్లిచైన్ స్నాచింగ్ కు పాల్పడుతున్న ముఠా వీరేనని గుర్తించి అరెస్టు చేశారు. వీటితోపాటు నల్గొండలో కూడా చైన్ స్నాచింగ్ కు పాల్పడినట్టు పోలీసులు గుర్తించారు. ౦1) మహారాష్ట్ర, నాందేడ్ జిల్లాకు చెందిన తక్ సంషేర్ సింగ్ ౦2) నిజామాబాద్ జిల్లా ఖానాపూర్‌కు చెందిన దండ్ల బాబు అలియాస్ బాబు బాలాజీ గైక్వాడ్ గా గుర్తించారు. వారి వద్ద నుంచి 1)3.5 తులాల బంగారం,2)30 తులాల వెండి చేతి కడియాలు, ఒక బంగారు ఇయర్ రింగ్,3) తులం బంగారు గొలుసు 4) నల్గొండలో దొంగలించిన 3 తులాల బంగారం5) హోండా షైన్ బైక్ ను స్వాధీనం చేసుకున్నారు. ౦1)మహారాష్ట్ర నాందేడ్ కు చెందిన సంశేర్ సింగ్ ౦2) నిజామాబాద్ జిల్లాకు చెందిన బాబు బాలాజీ గైక్వాడ్ హైదరాబాద్ లో పేరుగాంచిన ఇద్దరు నిజామాబాద్ జిల్లా జైలులో ఒకరినొకరు పరిచయం ఏర్పడి స్నేహాన్ని పెంచుకున్నారు. 2018 సంవత్సరంలో జైలు నుండి విడుదలైన ఇద్దరు బయట కలుసుకొని కామారెడ్డి జిల్లా పరిసర ప్రాంతాల్లో ట్రాన్స్ఫార్మర్ దొంగతనాలకు పాల్పడ్డారు. దీని కారణంగా 2019 సంవత్సరంలో ఎస్పి కామారెడ్డి ద్వారా ౦1,౦2 లపై పిడి చట్టం ప్రయోగించబడింది. తర్వాత షంషేర్ సింగ్ నార్సింగులో దోపిడీ కేసులకు పాల్పడ్డాడు. తూప్రాన్, బిక్నూర్, నాగిరెడ్డిపేట్, పాపన్నపేట్, జోగిపేట తో పాటు అతని సోదరులు కుల్జిత్ సింగ్,బల్జిత్ సింగ్ నాతో కలిసి దోపిడీలకు పాల్పడ్డారు. ఈ దోపిడీ కేసుల్లో అల్ షంషేర్ సింగ్ పరారీలో ఉన్నాడు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆల్ షంషేర్ సింగ్ పై 82 కేసులు నమోదయ్యాయి. తెలంగాణ రాష్ట్రంలో ౦2 దాండియా బాబుపై వివిధ పోలీస్ స్టేషన్ లో మొత్తం 55 కేసులు నమోదయ్యాయి. ఫిబ్రవరి 2024 నెలలో ౦2 దొండ్ల బాబు జైలు నుండి విడుదలై మునుపటి కేసులలో పరారీలో ఉన్న ఆల్ షంషేర్ సింగ్ ను కలుసుకున్నాడు. ఇద్దరు దోపిడీలు స్నాచింగ్లకు పాల్పడాలని ప్లాన్ చేసుకున్నారు. వారి ప్లాన్ లో భాగంగా ౦1 షంషేర్ సింగ్,౦2 ధొండ్ల బాబు పటాన్ చెరువు పోలీస్ స్టేషన్ పరిధిలో బైక్ చోరీకి పాల్పడ్డారు. తర్వాత మహేశ్వరం పిఎస్,కందుకూరు, నల్గొండ రూరల్ పిఎస్, పహాడీ షరీఫ్ పీఎస్ పరిధిలో నకిలీ నెంబర్ ప్లేట్ తో దొంగలించబడిన బైకును ఉపయోగించి దోపిడీలకు పాల్పడ్డారు. నిందితులు నగరాలు,పట్టణాల శివారులో ఒంటరిగా ఉన్న పురుషులు, మహిళలను లక్ష్యంగా చేసుకోవడం,నిందితుల కార్యనిర్వాహణ పద్ధతి ప్రతి మెడలో వివాహ మంగళ సూత్రం ఉంటుంది కాబట్టి, వివాహ మంగళసూత్రం ఇతర ఆభరణాలను దొంగలించడానికి ఎంచుకున్నారు. ముందుగా నిందితులు కారంపొడి కలిపిన నీటిని సిద్ధం చేసుకుని తర్వాత దొంగలించాలని లక్ష్యంగా పెట్టుకున్న ప్రదేశానికి చేరుకుంటారు. అప్పుడు వారు నగరాలు,పట్టణాలు లేదా ఏకాంత ప్రదేశాలలు, రోడ్లు పొలాలలో ఒంటరిగా ఉన్న వ్యక్తులను మాత్రమే ఎంచుకుంటారు. తర్వాత అక్కడున్న ప్రదేశాన్ని వాకప్ చేస్తారు లేదా స్థానికుల వల్లే ఆ ప్రాంతం చుట్టూ తిరుగుతారు. తద్వారా లోకేషన్ యొక్క పరిసరాలను జాగ్రత్తగా పరిశీలించి,వ్యక్తులను ఎలా సంప్రదించాలి ఎలా వెనక్కి వెళ్లాలి అని ప్లాన్ చేస్తారు. వ్యక్తి ఒంటరిగా ఉన్నాడని నిర్ధారించుకున్న తర్వాత, ఆమె వద్దకు వెళ్లి ఏదైనా అడిగి వెంటనే వ్యక్తుల ముఖాలపై కారం పౌడర్ కల్పిన నీటిని చల్లి నేరాలకు పాల్పడతారు. ౦1 నేరం చేసినప్పుడు, ౦2 దోపిడీతో మోటార్ సైకిల్ పై పారిపోవడానికి సిద్ధంగా ఉంటారని డిసిపి తెలిపారు. నిందితులను చాకచక్యంగా పట్టుకున్న పోలీసు బృందాలను డీసీపీ సునీత రెడ్డి అభినందించారు.

## సమస్యల పరిష్కారమే ధ్యేయం : కౌన్సిలర్ లక్ష్మీ ప్రవళిక కిరణ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (జూన్ 08) : నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని తొమ్మిదవ వార్డులో సమస్యల పరిష్కారానికి చొరవతో కృషి చేయడం జరుగుతుందని కౌన్సిలర్ లక్ష్మీ ప్రవళిక కిరణ్ అన్నారు. రూ.20 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను శనివారం కౌన్సిలర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ.. ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తినా సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. సాధ్యమైనంత త్వరగా రోడ్డు పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని వివరించారు. అన్ని సమస్యలను దశలవారిగా పరిష్కరించడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్ మాతృమూర్తి దినకర్మ బాలాపూర్ మేజర్ న్యూస్ ( జూన్ 08): మహేశ్వరం నియోజకవర్గం లోని బాలాపూర్ వైబిఆర్ గార్డెన్లో జరిగిన బడంగ్పేట్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్ మాతృమూర్తి నర్సమ్మ దశదినకర్మకు టిపిసిసి ప్రధాన కార్యదర్శి కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి హాజరై నర్సమ్మ చిత్రపటానికి పూలమాలేసి ఘన నివాళులర్పించారు.

